పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

కొయ్యూరు: మండలంలోని రేవళ్లు, మంప, గంగవరం, కొత్తపల్లి, వై.ఎం.సింగధార గ్రామాల్లో చింతపల్లి డీఎఫ్‌వో సీహెచ్.సూర్యనారాయణ పడాల్ శుక్రవారం పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో చెట్ల నరికివేతకు కార్పెంటర్లు వినియోగిస్తున్న యంత్రాలను పరిశీలించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అడవుల నరికివేతతో వాతావరణం సమతుల్యత దెబ్బతిని సకాలంలో వర్షాలు కురువడపోవడం, పగటి ఉష్ణోగ్రతలు పెరగడం వంటివి చోటుచేసుకుంటున్నాయన్నారు. అడవుల సంరక్షణతో వాయు కాలుష్యం తగ్గుతుందన్నారు. అడవుల్లో వృక్షాలను, చెట్ల నరికివేతకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయా ప్రాంతాల్లో కార్పెంటర్లకు అవగాహన కల్పించారు. ఆయనతో పాటు మర్రిపాకలు, లోతుగెడ్డ, సీలేరు రేంజర్లు భార్గవ్, పాత్రుడు, శ్రీరామ్ ,డీఆర్‌వో వెంకటరాజు తదితరులు ఉన్నారు.